# MADANAPALLE INSTITUTE OF TECHNOLOGY & SCIENCE

**(UGC - AUTONOMOUS)**

## Report on

## Training Program on SMART PULSE SURVEY (Socio Economic Survey)

## Organized by NSS Cell - MITS

## 6 August 2016





***Submitted by:*** **Dr. K. V. V. Raaju – NSS Programme Officer & Asst. Professor, Dept. of Management Studies**

The Government of Andhra Pradesh has launched Smart Pulse Survey (SPS) for enhancing quality of services and benefit programs in 2 phases starting from 06-July 2016 to 31st July 2016 and again from 06 August 2016 to 15 August 2016 in the entire state.

Madanapalle Municipality requested our management to provide engineering students as enumerators/assistants. Our college Management responded and gave permission to participate in the survey. On 6/08/2016 Madanapalle Municipal Commissioner, Sri M. Viswanath visited our college and trained all our students in mini seminar hall. The Commissioner and his assistant Mr. Sankar Prasad trained the students and explained the technicalities in this program. They promised us to give certificates for the students who would make the survey. Students of MITS would successfully make the survey. One day NSS program officer also went with the students to Sangam function hall and observed the enumerators and survey program.

The surveys will help the students to understand the community and environment. They will be enriched with data collection skills and speaking skills. Principal Dr. C. Yuvaraj appreciated the students for being a part of this survey.

### Press Release



# సాంకేతిక విప్లవంతోనే రాష్ట్రాభివృద్ధి

**కురబలకోట, న్యూస్‌టుడే:** సాంకేతిక విప్లవంతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని మదనపల్లె మునిసిపల్ కమిషనర్ విశ్వనాథ్ అభిప్రాయపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ప్రజా సాధికార సర్వేపై శనివారం మిట్స్ ఎన్ఎస్ఎస్ కార్యకర్తలు, ఇంజినిరీంగ్ విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని డిజిటల్ ఆంధ్రప్రదేశ్‌గా మార్చడానికి ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు. ఇందులో భాగంగానే రాష్ట్రంలోని ప్రజలందరి సమాచారాన్ని కంప్యూటర్‌లో పొందుపరిచేందుకు ప్రజా సాధికార సర్వే చేపడుతున్నట్లు వెల్లడించారు. ఈ సర్వేలో విద్యార్థులు సైతం భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. సర్వేకు సంబంధించిన యాప్‌ను విద్యార్థుల స్మార్ట్‌ఫోన్, ట్యాబ్‌లలో ఇన్‌స్టాల్ చేయించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ యువరాజ్, ఎన్ఎస్ఎస్ పీవో డాక్టర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

సర్వేపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న మదనపల్లె మునిసిపల్ కమిషనర్ విశ్వనాథ్



# యువత అనుకుంటే డిజిటల్ ఆంధ్రప్రదేశ్ సాధించడం సులభం

**కురబలకోట ఆగస్టు 6 (కెఎన్ఎన్)** యువత అనుకుంటే డిజిటల్ ఆంధ్రప్రదేశ్ సాదించడం సులభతరమవుతుందని మదనపల్లె మున్సిపల్ కమీషనర్ విశ్వనాథ్ అన్నారు. అంగళ్ళు సమీపంలోని మిట్స్ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు మరియు జాతీయ సేవా పథకం స్వచ్ఛందంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన ప్రజా సాదికార సర్వేలో పాలు పంచుకోవడానిక సిద్దమయ్యారు. శనివారం వీరికి శిక్షణ ఇవ్వడానికి మదనపల్లె మున్సిపల్ కమీషనర్ మిట్స్ కళాశాలకు విచ్చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులనుద్దేశించి ఆయన మాట్లాడుతూ యువత నడుం బిగిస్తే ఆంధ్ర ప్రదేశ్‌ను డిజిటల్ ఆంధ్ర ప్రదేశ్‌గా తయారు చేయడం చాలా సులభమని అన్నారు. ఇందుకు సంబందించిన యాప్‌ను విద్యార్థుల ట్యాబ్‌లలోను, స్మార్ట్ మొబైల్ ఫోన్‌లలోను పొందుపరస్తామని అంతేకాక అందులో గల అంశాలను గురించి అవగాహన కల్పిస్తామని తెలిపారు. రాబోవు తరాలకు దిశా దశ నిర్దేశకులు యువకులైనని అన్నారు. ప్రజా సాదికార సర్వేను యువకులు, ఇంజనీరింగ్ విద్యార్థులు అనుకుంటే సులభంగా ముగుస్తుందని అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని సాంకేతిక పరంగా అభివృద్ధి చేయడానికి కృషిలో భాగంగానే ఈ సర్వే చేయిస్తున్నారని, ఇందుకు ప్రజలు సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మిట్స్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి. యువరాజ్, ఎన్ఎస్ఎస్ పిఒ డాక్టర్ రాజుపాల్గొన్నారు.

విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతున్న మదనపల్లె మున్సిపల్ కమిషనర్

ఆంధ్రప్రభ Sun, 07 August 2016 epaper.prabhanews.com/c/12308937